క్లుప్తంగా

జెడ్పీ సీఈవోకు సత్కారం



జిల్లా పరిషత్ సీఈవో పోలినాయుడును సన్మానిస్తున్న సర్పంచ్ సంజీవిరావు

మాడుగుల రూరల్: ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈవో ఎం. పోలినాయుడును ఎం.కోడూరు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, సారథ్యంలో గురువారం విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించారు. గతంలో పోలినాయుడు స్థానిక ఎంపీడీవోగా, డీఎల్‌డీవోగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడుకు ఓఎస్‌డీగా పనిచేశారు. సీఈవోను సత్కరించిన వారిలో సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు రాఖీ శ్రీను, కాంట్రాక్టరు ఎస్.కె. భాషా ఉన్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



స్వామిని పూజిస్తున్న మాలాధారణ భక్తులు

కె.కోటపాడు : గొండుపాలెం గ్రామంలో గల జ్ఞాన ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ 14వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురువారం వైభవంగా జరిపారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు జరిపారు.విశిష్ట అభిషేకాలను నిర్వహించారు. రాత్రికి అంబలం పూజ నిర్వహించారు. గురుస్వాములు బండారు వెంకట రమణమూర్తి, రాము పాల్గొన్నారు.

ఎం. కోడూరులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం



ఎం.కోడూరులో నిర్మాణంలో వున్న సీసీ రోడ్డు

మాడుగుల రూరల్ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా, ఎం. కోడూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు మంజూరు చేసిన రూ.7 లక్షల వ్యయంతో ఎస్సీ కాలనీలో ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో రూ. 5 లక్షల వ్యయంతో ప్లాట్‌ఫారం, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. వీటితో పాటు ఉపాధి హామీ పథకం నిధులు రూ.2 లక్షలతో డ్రైనేజి పనులు చేపడుతున్నట్టు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేశ్, ఎంపీటీసీ సభ్యులు ముమ్మిన రమణబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు తదితరులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

డెయిరీ నిధులతో రెండు బోర్లు ఏర్పాటు



బోర్లు ఏర్పాటుకు భూమిపూజలో పాల్గొన్న డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు

రావికమతం : విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ నిధులతో దొండపూడి గ్రామంలో రెండు బోర్లను గురువారం ఏర్పాటు చేశారు. డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఈ పనులకు గురువారం భూమిపూజ చేశారు. స్థానిక శ్మశాన వాటిక వద్ద, పచ్చికూరవారి పాకలు వద్ద రెండింటికీ రూ.2 లక్షల వ్యయంతో వీటిని వేయించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ గర్రెడ్డి రాజారావు, మాజీ సర్పంచ్ తాతబాబు, రామునాయుడు పాల్గొన్నారు.

కింతలిలో ఇంటింటి కుళాయి పనులకు భూమిపూజ

మాడుగుల రూరల్: కింతలి గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకంలో ఇంటింటి కుళాయి పథకానికి గురువారం భూమి పూజ జరిగింది. సర్పంచ్ మైచర్ల భవానీ, ఎంపీటీసీ సభ్యులు సన్యాసిరావు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ పథకానికి రూ.70 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. మాజీ సర్పంచ్ సత్యంనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు జామి చిన్న, ఉప సర్పంచ్ నారాయణరావు, వార్డు సభ్యులు సన్యాసిరావు, అప్పారావు, చెక్కరాజు, వెంకటరమణ, చిన్నారావు, ఈశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

- అందుకే మళ్లీ ఆయనే సీఎం కావాలి
- పల్లెనిద్రలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



పల్లెనిద్రలో భాగంగా కోఆపరేటివ్ కాలనీలో రాత్రి బస చేసిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసమే పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా చోడవరం పంచాయతీ సచివాలయం -2 పరిధిలో కోఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, న్యూ శాంతినగర్, బాలాజీనగర్, బానీకోనేరు ప్రాంతాల్లో పల్లె నిద్ర కార్యక్రమం ధర్మశ్రీ పర్యటించారు. ఆయన స్థానికులతో కలిసి మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో అందించిన సుపరిపాలన పనితీరు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులపై ప్రజలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రధాన రోడ్లు, కాల్వలను నిర్మించాలని ప్రజలు కోరారు. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే ధర్మశ్రీ సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజల సంక్షేమంతోపాటు గ్రామాల అభివృద్ధికి కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతకు ముందు పార్టీ జెండారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోఆపరేటివ్‌కాలనీలో ఒకరి ఇంట్లో భోజనం చేసి అక్కడే రాత్రి బస చేశారు. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎంపీపీ గాడి కాసు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, ఉపసర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, ప్రధానకార్యదర్శి పందిరి శ్రీనువాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, వార్డు మెంబరు కందర్ప శంకర్, ఎంపీటీసీ పెట్టేడి నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముఠ్రోతు చిన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కందిపూడిలో అందించిన సంక్షేమ పథకాల వివరాల పట్టికను పరిశీలిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట : రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే మరలా రెండోవ సారి జగనన్న ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గురువారం రాత్రి కందిపూడిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముఖ్యమంత్రిగా గద్దె నెక్కిన నాల్గున్నర కాలంలో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ఆయన ప్రజలకు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో తినుకో,దోచుకో, పంచుకో(టీడీపీ) అన్న రీతిలో అవినీతి పరిపాలన ఉండేదన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో జగనన్న పాలన అంతా సుభిక్షం అని అవినీతికి తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారుల బ్యాంక్ అకౌంటులో జమ చేసి ప్రజలందరికి మేలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం బాగుండాలంటే మరలా రెండోవసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజల్ని కోరారు. కందిపూడి సచివాలయంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాల నగదు, లబ్ధిదారుల వివరాలతో కూడిన పట్టికను విప్ ధర్మశ్రీ ఆవిష్కరించారు. జడ్పీటీసీ దొండా రాంబాబు,ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి,వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి,డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనర్ధనరావు,జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు,సర్పంచ్,నాయకులు కొప్పాక గణేష్,కనకయ్య,యెనుముల వాసు,అప్పారావు పాల్గొన్నారు.

జగనే ఏపీకి మళ్లీ సీఎం కావాలి

మాడుగుల : పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఖాతాలకు సంక్షేమ పథకాలు చేరవేస్తూ పరిపాలనలో నూతన ఒరవడిని తీసుకువచ్చిన సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు వేమవరపు రామధరర్మజ, తాళ్ళపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. బుధవారం సాయంకాలం మాడుగుల రెండవ, సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మాడుగుల-2 సచివాలయ పరిధిలో సుమారు రూ. 52 కోట్లు సంక్షేమ అభివృద్ధి జరిగిందని ప్రజలకు వివరించారు. అంతక ముందు ఎంపీడీవో మీనాకుమారి, సచివాలయం -2 పరిధిలో అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి చదివి వినిపించారు. అనంతరం సంక్షేమ పథకాలు ఫ్లెక్సీని ఆవిష్కరించి వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా, ఉపసర్పంచ్ దేవరాపల్లి శ్రీనివాసరావు, మాడుగుల, ఎం. కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు పెరుమళ్ల వెంకటరావు, గొళ్లవిల్లి రాజేశ్, పంచాయతీ కార్యదర్శి నాయుడు, వైస్సార్‌సీపీ నాయకులు సయ్యపురెడ్డి సత్తిబాబు, ఎడ్ల హేమంత్ కుమార్, సమ్మంగి జగన్, కుక్కర మోదకొండ పాల్గొన్నారు.



కె.కోటపాడులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

గొలుగొండలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

గొలుగొండ : ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ 2024లో గెలిపించుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ తెలిపారు. గొలుగొండలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వైఎస్సార్‌సీపీ జండాను ఎగరవేశారు. అనంతరం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. 2019లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన సీఎం జగనన్నకే మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుల్లు అప్పారావు(బుజ్జి) చేపల చినపాప, వైస్ ఎంపీపీ బాబ్జి పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

చీడికాడ : సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా చీడికాడలో ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ కురచా జయమ్మ, నారాయణమూర్తి, మండల సచివాలయాలు కన్వీనర్ ఈర్లె చైతన్య, చీడికాడ గ్రామ శాఖ అధ్యక్షుడు పరువాడ మహేశ్, మండల యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, పార్టీ నాయకులు పాటూరి రమణ, దండి సురవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి నందారపు రమణబాబు, చెట్టుపల్లి మాజీ సర్పంచ్ పాతాళం చిన్నంనాయుడు, పరువాడ రామారావు, సిమెంట్ నాయుడు, మహేశ్, పైడితల్లి, సన్యాసినాయుడు, రవి, దేముడునాయుడు పాల్గొన్నారు.



గొలుగొండలో జెండా అవిష్కరణ చేస్తున్న దృశ్యం

సంక్షేమం చూడండి...మళ్లీ పట్టం కట్టండి

రోలుగుంట : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలన్నా, సంక్షేమాలు అమలు కొనసాగాలన్నా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని, ఆయన వల్లే అన్ని వర్గాల వారికి మేలు, అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు గొర్లె రామన్ అన్నారు. కొవ్వూరు గ్రామంలో గురువారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..., పల్లె నిద్ర కార్యక్రమాలను నిర్వహించారు. సచివాలయం పరిధిలో మంజూరైన సంక్షేమాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును సర్పంచ్ కాంతమ్మ, పార్టీ మండల నాయకులతో కలసి ఎంపీపీ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామంలో పల్లె నిద్ర చేశారు.

అర్హత గల కుటుంబాలకు సంక్షేమం అమలు

కె.కోటపాడు : సీఎం జగన్ పాలనలో అర్హత గల కుటుంబాలకు సంక్షేమంతో ఆర్థిక లబ్ధి కలగనున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కె.కోటపాడు గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాంటే కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధితో పాటు గ్రామంలో ప్రజలకు సంక్షేమం ద్వారా అందించిన నగదు వివరాలతో కూడిన సంక్షే, అభివృద్ధి బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఒక్క పైసా లంచం అన్న మాట లేకుండా నేరుగా ప్రజలకు మంచి చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఎంపీపీ జగన్‌మోహన్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి భవాని, ఎంపీటీసీ బంగారి లక్ష్మి, ఎంపీడీవో ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్,వార్డెన్ పి.గంగునాయుడు, వెలుగు ఏపీఎం వెంకటలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అల్లు శ్వేత, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్ పాల్గొన్నారు.



చీడికాడలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు



సంక్షేమం, అభివృద్ధి వివరాలతో బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి

జగన్ మళ్లీ రావాలనేది ప్రజల ఆకాంక్ష

నర్సీపట్నం:ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో పేదల ముఖంలో చిరు నవ్వులు కనిపిస్తున్నాయని, అందుకే ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. మున్సిపాలిటీ 21వ వార్డు శారదనగర్‌లో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ.13 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సంక్షేమం, ప్రగతి బోర్డులను చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ, వార్డు కౌన్సిలర్ కర్రి చైతన్య, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ సమ, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయ నిర్మాణానికి సహకారం

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హామీ



డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

దేవరాపల్లి : దేవరాపల్లిలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు భరోసా నిచ్చారు. ఈ మేరకు దేవరాపల్లిలో గురువారం జరిగిన ఆర్యవైశ్యుల సంఘం ఆత్మీయ సమ్మేళనానికి డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వాసవీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మాణానికి సహకరించాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావును ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డా. వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, వరదపురెడ్డి లలితానాయుడు, గుండు రాంబాబు, గండిపడాల అప్పలరాజు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు కొల్లూరు పైడిశెట్టి, వెత్సా రమేష్, వెత్సా రాజేష్ పాల్గొన్నారు.

ధర్మశ్రీ చేతుల మీదుగా గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న విప్ ధర్మశ్రీ

రావికమతం: ప్రధాన మంత్రి ఉజ్వల పథకంలో భాగంగా మండలానికి మంజూరైన 200 గ్యాస్ కనెక్షన్‌లను విప్ కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ ఉచిత కనెక్షన్ ద్వారా వచ్చిన ఈ పథకాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ పైలరాజు, సచివాలయ కన్వీనర్ జగన్నాథరావు, గ్యాస్ ఏజెన్సీ డీలర్ స్వామినాయుడు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధి నివారణ

కె.కోటపాడు : కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి మెరుగైన వైద్యం సకాలంలో పొందితే వ్యాధి నుంచి బయటపడవచ్చని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సుబ్రమణ్యం అన్నారు. కుష్టు వ్యాధిపై గుల్లేపల్లి గ్రామస్తులకు గురువారం అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి నిర్ధారిత మచ్చలు శరీరంపై ఒకటి లేదా రెండు మచ్చలు ఉంటే ఆరు నెలల కాలం, ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే ఏడాది కాలం మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. కుష్టురోగులకు పీహెచ్‌సీలో ఎండీటీ మాత్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, సిహెచ్‌వో సింహాచలం, ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎస్‌ఎం లక్ష్మి పాల్గొన్నారు.

తెలుగు భాష ప్రాముఖ్యం తెలుసుకోండి



తెలుగు సాహిత్యకారుల చిత్రాల ప్రదర్శన

చోడవరం రూరల్ : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో తెలుగు సాహిత్యకారుల చిత్రపటాల ప్రదర్శన జరిగింది. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తమ స్వంత నిధులతో తెలుగు భాష ఉన్నతి ఎంతగానో కృషి చేసి సాహిత్య సేద్యం చేసిన మహనీయుల చిత్రపటాలను పాఠశాలకు అందచేశారు. మండల విద్యాధికారులు జయలక్ష్మి, సింహాచలం, సీఆర్పీ నాయుడు ఈ ప్రదర్శనను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల ప్రయత్నాన్ని ప్రోత్సహించారు. హెచ్‌ఎం రామిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దేవరపల్లి కుమారి, తెలుగు ఉపాధ్యాయులు గోవింద, అనురాధ, మణిమాల, రాధ పాల్గొన్నారు.

తామరంలో రూ.20 కోట్ల లబ్ధి



తామరంలో ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు, నేతలు

మాకవరపాలెం: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఒక్క తామరం గ్రామానికే రూ.20 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమాన్ని గురువారం తామరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎంపీపీతోపాటు ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి నాలుగున్నరేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. వీటికి సంబంధించి ఫ్లెక్సీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, పార్టీ నాయకులు పెట్ల భద్రాచలం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఘనంగా వారోత్సవాలు



కె.జె.పురంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ర్యాలీ



రోలుగుంటలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి



దేవరాపల్లి శాఖా గ్రంథాలయంలో..

చీడికాడ : చీడికాడ శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమకారుల గురించి పలువురు వక్తలు మాట్లాడారు. గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. గ్రంథాలయాధికారి జోగేశ్వరి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు.

మాడుగుల రూరల్: కె.జె.పురం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గురువారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయాధికారి వి.శృతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా ర్యాలీ చేపట్టారు. సాయంత్రం విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

మాడుగుల : గ్రంథాలయ ఉద్యమ నాయకులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని, శాఖా గ్రంథాలయాధికారి వై.వేంకటేశ్వర్లు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయంలో ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్.ఆర్.రంగనాధన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, మాడపాటి హనుమంతరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులరిపంచారు. ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు విజయలక్ష్మి,మహేశ్వరి పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమం నేతల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు గ్రంథాలయ అధికారి ఓ. శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలను గురువారం నిర్వహించారు. వార్డు మెంబర్ సత్యవతి, విశ్రాంత ఉద్యోగి రామమూర్తి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సందీప్, లావణ్య పాల్గొన్నారు.

రోలుగుంట : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వరలక్ష్మి అధ్వర్యంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ ఉద్యమకారులు సురవరం ప్రతాపరెడ్డి, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తదితరుల చిత్రపటాలకు గ్రంథాలయాధికారి విద్యార్థులతో కలసి పూలమాలలు వేశారు. తరువాత గ్రంథాలయాల ఏర్పాటుకు వారు చేసిన ఉద్యమాల గురించి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాల మేలుపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

రావికమతం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొత్తకోట శాఖ గ్రంథాలయంలో గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 6,7,8 తరగతుల విద్యార్థులు 60 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. గ్రంథ పాలకురాలు వరహామణి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు సహాయ సహకారాలందించారు.

కె.కోటపాడు : పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యం వెలుగులోకి వస్తుందని చౌడువాడ శాఖా గ్రంథాలయాధికారిణి ఎం.పద్మావతి తెలిపారు. గురువారం హైస్కూల్ విద్యార్థులకు గ్రంథాలయాలు, వా టి ఉపయోగాలపై వ్యాసరచన పోటీలు జరిపారు.

నేడు లక్కవరంలో ఎడ్ల బళ్ల పోటీలు

చోడవరం రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామంలో నాగుల చవితి పర్వదినం సందర్భంగా భారీ స్థాయిలో ఎడ్లబళ్ల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమయ్యే ఈ ఎడ్లబళ్ల పరుగు పోటీలలో విజేతలైన ఎడ్ల యజమానులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతోపాటు ఎనిమిదో స్థానం వరకు వరుసగా రూ.12వేలు, పదివేలు, 8వేలు, 6వేలు, 4వేలు, 2వేలు, 1500, వెయ్యి నగదు బహుమతులను అందచేస్తారు. ఆసక్తి గల ఎడ్ల యజమానులు నేటి మధ్యాహ్నం 12 గంటలలోగా రూ.100 నామినేషన్ ఫీజును చెల్లించి పోటీలో పాల్గొనవచ్చని ఉత్సవ కమిటీ తెలిపింది.


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విశ్రాంత ప్రిన్సిపాల్ కుమార్ బాబు, ప్రముఖ వ్యాపారి వెలగా నారాయణరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.రాజు, అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ వేడుకలతో సహృద్భావ వాతావరణం ఏర్పడుతుందన్నారు. సీనియర్, జూనియర్ అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి కొనసాగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పాడి పశువుల్లో చర్మవ్యాధులు

రోలుగుంట: పాడి పశువుల్లో చర్మవ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోలుగుంట పశువైద్యాధికారి నూకేశ్వర్రావు రైతులకు సూచించారు. కొంతలం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ 4 నెలలు దాటిన ప్రతి ఆవు లేదా దూడ కు వ్యాధి నివారణ టీకా వేయించుకోవాలన్నారు. 10 తమలపాకులు, 10 మిరియాలు కాస్త ఉప్పు కలిపిన చూర్ణాన్ని నాలుకపై ఉంచి రోజూ రెండు సార్లు పశువులకు తినిపించడం వల్ల వ్యాధి నియంత్రణకు అవకాశం ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పర్వదినం



చౌడువాడలో నాగులచవితి వేడుకల్లో చిన్నారులు

కె.కోటపాడు : మండల గ్రామాల్లో గల ప్రజలు నాగులచవితి పర్వదినాన్ని పలు గ్రామాల్లో గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. గ్రామ శివార్లలో గల పుట్టల వద్దకు కుటుంబ సభ్యులతో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరుపుకొన్నారు. నాగేంద్రునికి చిమ్మిడి, తాడి గుజ్జుతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపారు.

రోలుగుంట : మండలంలో గురువారం నాగుల చవితోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. చలివిడి, చిమ్మిడి,వడపప్పు, గుడ్లు,పాలు, నాగుల పంచి తదితర పూజాసామాగ్రితో పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి నాగేంద్రస్వామికి భక్తిశ్రద్ధలతో పూజించారు. అడ్డసరం,దిబ్బలపాలెం, గొల్లపేట తదితర గ్రామాల్లో నాగులచవితి జరుపుకొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

నాతవరం : సంక్షేమ పథకాలు అమలుతో పాటు నూతన భవన నిర్మాణాలు సత్వరం పూర్తి చేయాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. ఆయన గురువారం మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ఆశయంతో తలపెట్టిన సచివాలయాలు ఆర్‌బీకే హెల్త్ క్లినిక్‌లు భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ మీటరు, కుళాయిలు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని అదనంగా మరుగుదొడ్డుకి రూ. 12వేలు, ఇంకుడు గుంతకి రూ. 6వేలు ఇస్తున్న విషయాన్ని లబ్ధిదారుకు వివరించాలన్నారు.